నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు





బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం కాదు

## ఓదార్పు సమావేశం..

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి,(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 29: మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే మామామిడాల యశస్విని రెడ్డి,నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలకుర్తిలో ఆదివారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం కాదని,అది ఓదార్పు సమావేశం అని విమర్శించారు. అంతేకాకుండా మా ప్రభుత్వం వచ్చి పూర్తిగా రెండు నెలలు నిండకముందే నిందలు వేయడం సరికాదని ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మండిపడ్డారు.అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించడం సరైనది కాదని, కాంగ్రెస్ పార్టీ నాయకుల జోలికి వస్తే ప్రజలే మీకు బుద్ధి చెబుతారని, కాంగ్రెస్ పార్టీ నాయకులపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు పలికారు .ప్రతి ఆడబిడ్డ పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులకు భారంగా ఉండొద్దనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, తో పాటు తులం బంగారాన్ని కూడా త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతుందని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానని, ఏ సమస్య ఉన్న నేరుగా కలవచ్చని అన్నారు.

**కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

పాలకుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే,యశస్విని రెడ్డి,నియోజకవర్గం ఇంచార్జి ఝాన్సీరెడ్డి కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల మండల పార్టీ ప్రత్యక్ష కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





- సమస్యలు చెప్పకుందమంటే అధికారి లేడాయే....
- మా చెంచు గుడెల బాధలు ఎవరికి చెప్పుకోవాలి...
- ఐటీడీప ఇన్చార్జి పిఓ కలెక్టర్ వారంలో ఒకరోజు మన్ననూర్ కార్యాలయంలో ఉండాలి
- చెంచుల సమస్యలు చెప్పుకునేందుకు దూరభారం అవుతున్న జిల్లా కేంద్రం
- నల్లమల లోతట్టు ప్రాంత చెంచుల ఆవేదన

వివరాలు 2లో





## ఆదివాసీ చెంచులకు.. అండెవరు.?

ప్రభుత్వాలు, పాలకులు మారుతున్న చెంచుల జీవనాభివృద్ధి, వారు మెరుగుపడే దిశగా ప్రత్యేకంగా అచ్చంపేట నియోజక వర్గంలోనీ మన్ననూర్ గ్రామం లో చెంచుల అభివృద్ధి కొరకై ఐటిడిప ప్రాజెక్ట్ కార్యలయన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గడిచిన 10 ఏళ్ల నుండి చెంచుల సమస్యల పరిష్కారం కోసం స్థానికంగా ఏ ఒక్క అధికారి మాకు అందుబాటులో ఉండకపోవడం వలన అనేక సతమతమమౌతున్నమని వివిధ చెంచు పెంటల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

*- ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్*

గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూర్/పెద్దవంగర(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 29: మండల కేంద్రం లోని వడ్డే కొత్తపెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే కాబట్టి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు చూడాలన్నారు. ప్రతి ఆడపిల్ల అందరికి భారం కాకూడదనే ఉద్దేశంతో కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ తో పాటు తులం బంగారాన్ని కూడా త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా2లో





# ఆదివాసీ చెంచులకు అండెవరు.?

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ జనవరి 29:** ప్రభుత్వాలు, పాలకులు మారుతున్న చెంచుల జీవనాభ్యుద్ధి, వారు మెరుగుపడే దిశగా ప్రత్యేకంగా అచ్చంపేట నియోజక వర్గంలోనీ మన్ననూర్ గ్రామం లో చెంచుల అభివృద్ధి కొరకై ఐటిడిఏ ప్రాజెక్ట్ కార్యలయన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గడిచిన 10 ఏళ్ల నుండి చెంచుల సమస్యల పరిష్కారం కోసం స్థానికంగా ఏ ఒక్క అధికారి మాకు అందుబాటులో ఉండకపోవడం వలన అనేక సతమతమమౌతున్నమని వివిధ చెంచు పెంటల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలతో చెంచు ఆదివాసి గుడాలు తల్లడిల్లుతున్నామన్నారు. మన్ననూర్ ఐటిడిఏ ఇంచార్జ్ పిఓగా స్వయంగా జిల్లా కలెక్టర్ ఉన్నప్పటికీ మా సమస్యలు ఎక్కడ కూడా తిరుతలేవని పలువురు చెంచు పెద్దలు అన్నారు. నేటికి చెంచుల జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉన్నయన్నరు. చెంచుల సమస్యలు, సమస్యలుగానే మిగిలిపోతున్నాయన్నారు. వెంటనే ఐటిడిఏ ఇంఛార్జి గా కొనసాగుతున్న జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా వారంలో ఒకరోజు మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో ఉండి చెంచుల కోసం గ్రీవెన్స్ డే నిర్వహించాలని కోరారు. చెంచు పెంటల్లో జరుగుతున్న ఇబ్బందుల గురించి వివిధ ఆదివాసి గుడాలకు చెందిన ఆంజనేయులు, పెద్దిరాజు, బాలరాజు, సాలయ్య, బయన్న, కోటయ్య, వీరయ్య, తోకల ఈరయ్య, లింగస్వామిలతో పాటు తదితరులు సోమవారం ఐటిడిఏ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సందర్భంగా చెంచులు మాట్లాడుతూ..... గుడానికి మా వ్యక్తిగత సమస్యలకు సంబంధించి ప్రాజెక్టు అధికారిని కలవడానికి జిల్లా కేందానికి వెళ్లాలంటే దాదాపు 100 కి.మీ దూరంతో పాటు ఆర్థిక బారం కూడా అవుతుందనీ చెంచులు ఆవేదన వ్యక్తం చేశారు. చాలా చెంచు గుడాలల్లో ఆర్ఓఎఫ్ పట్టాలు లేవని, భూ సమస్యలు, గతంలో ప్రభుత్వం ఆదివాసి చెంచులకు భూములు ఇచ్చిన అవి ఇతరుల చేతల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెంచు పెంటల్లో తాగునీరు, వైద్య సదుపాయాలు, ఉపాధి హామీ, ఇలా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నామని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం రెగ్యులర్ పిఓను నియమించాలని వేరు కోరారు. కలెక్టర్ ఇన్చార్జి పిఓ వారంలో ఒకరోజు తప్పక మాకోసం కేటాయించాలన్నారు. సానుకూలంగా మా పట్ల అధికారులు చొరవ చూపకపోతే త్వరలోనే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు ముక్త కంఠంతో హెచ్చరించారు.

# సర్పంచులకు సన్మానం రాజకీయ వ్యూహమేనా..?

- బిఆర్ఎస్ సర్పంచులు అండగా ఉండేరా.?
- లోక్‌సభ ఎన్నికలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి జనవరి 30:** గత తొమ్మిదిన్నరేళ్ల బిఆర్ఎస్ పాలనలో సర్పంచులకు సముచిత స్థానం దక్కలేదు. జిల్లావ్యాప్తంగా గ్రామ పంచాయితీల్లో కొలువుదీరిన సర్పంచులు, ఉప సర్పంచులకు ఫిబ్రవరి 1తో వారి పదవీకాలం ముగియనుంది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో, వనపర్తిలో ఘోర పరాజయం అయిన బిఆర్ఎస్ ఇన్నాళ్లు గ్రామ పంచాయతీల్లో సర్పంచుగా రాజ్యమేలిన నాయకులను అక్కున చేర్చుకునేందుకు అడుగులేస్తోంది. ఈ క్రమంలోనే ఈనెల 27న నియోజకవర్గం లోని బిఆర్ఎస్ సర్పంచులు, ఉపసర్పంచులను జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర రెడ్డిలు సన్మానించారు. ఐదు సంవత్సరాలుగా సర్పంచుల బాగోగుల గురించి అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు పట్టించుకోని బిఆర్ఎస్ ఇప్పుడు పదవులు దిగిపోయే ముందర సన్మానించడం నిరంజన్ రెడ్డి రాజకీయ వ్యూహంగా అభివర్ణిస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు తాగునీరు పారిశుధ్యం మురుగు కాలువల శుభ్రత అవసరమైన చోట కొత్త డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించి పల్లెలను బలోపేతం చేసే పనిలో సర్పంచులు ఇన్నాళ్లు విధులు నిర్వర్తించారు. ప్రజలకు అవసరమైన వసతులు కల్పించే దిశలో అప్పులు చేసి పనులు చేసినప్పటికీ బిల్లులు రాని పరిస్థితి నెలకొనడం వాటిని మంజూరు చేసేలా చూడాలని చెప్పులరిగేలా తిరిగినా పట్టించుకోని దుస్థితి వంటి సంఘటనలు నెలకొన్నాయి. దీనికి తోడుగా కొన్నిచోట్ల సర్పంచులు ప్రజల ముందు అవమాన భారం పడాల్సి వస్తోందని పంచాయతీల్లో నిధులు లేకపోయినా ప్రభుత్వం మంజూరు చేస్తుందనే ధీమాతో విలువైన భూములు ప్లాట్లు ఇతర ఆస్తులు అమ్ముకొని వసతులు మెరుగుపరిచిన వారు కొందరైతే మరికొందరు అప్పులు చేసి బిల్లులు రాక వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు చూశాం. ఇంకొందరైతే మరో రెండు రోజుల్లో పదవీకాలం ముగిస్తుండడంతో బిల్లులు ఎలా రాబట్టుకోవాలో తెలియక సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే సర్పంచులు ఉపసర్పంచులను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర రెడ్డిలు సన్మానించడం చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉన్నన్ని రోజులు సర్పంచులు తమ గోడు వెళ్ళబోసుకున్నా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడుగా ఉన్న నిరంజన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదని ఒకవేళ అధికారంలోకి వచ్చి ఉంటే ఈ సన్మానం కూడా జరిగి ఉండేది కాదని సర్పంచులు సన్మాన కార్యక్రమం అయిపోయిన తర్వాత బయటికి వచ్చి తమ సన్నిహితులతో చెప్పుకోవడం గమనార్హం. ఈ సన్మానం వెనక పార్లమెంట్ ఎన్నికలకు కార్యకర్తలు నాయకులను గత పాలనపై నిరాశ నిస్పృహలతో ఉన్న సర్పంచులను సన్నద్ధత చేయడమే లక్ష్యంగా కనిపిస్తోందని బిఆర్ఎస్ సర్పంచులే చర్చించుకోవడం కొసమెరుపు. చాలావరకు సర్పంచులు అధికారంలో ఉన్నప్పుడు నిరంజన్ రెడ్డి తమ గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని అలాంటిది ఇప్పుడు లోక్ సభ ఎన్నికలకు మేమెలా సన్నద్ధత అవుతామనే ప్రష్ణ అత్యధికుల్లో వినిపిస్తోంది. మొత్తం పైన నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు చేసిన సన్మానం ఆ పార్టీలోని మెజారిటీ నాయకులు రాజకీయ కోణంలోనే చూస్తున్నారు. ఈ క్రమంలో పల్లెల్లో బిఆర్ఎస్ పట్టు మునుపటి లాగా నిలుస్తుందా అనేది ప్రశ్నార్ధకం కానుంది.

# ప్రస్తుత సర్పంచ్‌ల హాయంలోనే గ్రామాలలో అభివృద్ధి

- చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచుల సన్మాన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని జనవరి 29:** సోమవారం నాడు చింతకాని మండల పరిషత్ కార్యలయం ఈ నెల 31 వ తేదీతో సర్పంచుల పదవి కాలం ముగియడం తో వారికి ఏర్పాటు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచులను సన్మానించారు కెసీఆర్ దేశం లోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణా రాష్ట్ర సర్పంచులకు అభివృద్ధి చేసే అవకాశం కల్పించారు అని మీ సమయంలోనే ఎక్కువ శాతం సీసీ రోడ్లు, పల్లే ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, రైతు వేదికలు, డ్రైనేజ్ లకు పెద్ద యెత్తున నిధులు విడుదల చేసి అభివృద్ధి మీ చేతుల మీదుగా జరిగే అదృష్టాన్ని కల్పించారు అని భవిష్యత్తులో మరింత ఉన్నతస్థానం లో మీరందరూ ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేయనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెమరుగొముల ప్రవీణ్ రావు, ఈదురు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు..

### తొర్రూర్ లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంట నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి ఎస్.కె అంకుష్, వార్డు కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## తిరుమలయ్య గుట్టను ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలి

- బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము
- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి జనవరి 30:** వనపర్తి జిల్లా కేంద్రం శివారులో గల తిరుమలయ్య గుట్టను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. తిరుపతి మాదిరిగానే ఇక్కడ కూడా ఏడుకొండలపై తిరుమల నాథుడు కొలువుదీరి ఉన్నాడని ఏటేటా భక్తుల రద్దీ కూడా పెరగడంతో కళ్యాణ మండపం, పార్కు, మంచినీటి వసతి, రోడ్డు మార్గం తదితర మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కొండ చుట్టూ అడవి విస్తరించి ఉండడంతో అరుదైన వనమూలికల వృక్షాలు అధికంగా ఉన్నాయని అలాగే సంజీవని మొక్క కూడా తిరుమలయ్య గుట్టపై గుర్తించినట్లు ప్రొఫెసర్ సదాశివయ్య గతంలోనే ప్రపంచానికి తెలిపాడని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా వచ్చి మొక్కులు తీర్చుకుంటారని వివరించారు. గుట్టను అభివృద్ధి చేయడం వల్ల చాలామందికి ఉపాధి దొరకడంతో పాటు పార్కు నెలకొల్పితే ప్రకృతి ప్రేమికులకు మరింత ఆహ్లాదం కలుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పర్యాటక కేంద్రంగా గుర్తించాలని అలాగే స్థానిక శాసనసభ్యులు మేఘా రెడ్డి ప్రత్యేక దృష్టి నిలిపి గుట్టను అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ నాయకులు బాబురావు సామెల్ జ్ఞానేశ్వర్ రాయన్న సాగర్ రఘు నరేష్ పవన్ ఓం ప్రకాశ్ చారి రాములు బోయిళ్ళ రామ్మోహన్ గోవింద్ బత్తిని మధు రాము తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో బీసీలకు టికెట్లు కేటాయించాలి

- బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో బీసీలకు అత్యధిక సీట్లు కేటాయించాలని బిసి చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనుగొండ మల్లేష్ యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శాసనసభ ఎన్నికల్లో కూడా బీసీ జనాభాకు అనుగుణంగా టికెట్లు ఇవ్వలేదని, అలాగే రాష్ట్రంలో యాదవ్ ల జనాభా అధికంగా ఉన్నప్పటికీ సీట్లు తక్కువగా కేటాయించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా లోక్ సభ ఎన్నికల్లో బీసీలకు అధిక స్థానాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బల్మూరు మండలం సర్వసభ్య సమావేశం

- అధికారులు చిత్తశుద్ధితో పని చేసినప్పుడే పురోగతి సాధ్యం
- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి
- అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే శాఖ పరంగా చర్యలు తప్పవు....
- మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ జనవరి 29:** ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే అభివృద్ధి పనులు పురోగతి సాధించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూరు మండల కేంద్రంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.....అధికారులు అభివృద్ధి పనుల్లో అలసత్వం, నిర్లక్ష్య వహిస్తే శాఖ పరంగా చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ముందుగా ఆయా శాఖల అధికారులు తమ నివేదికలు చదివి వినిపించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు సభ దృష్టికి తెచ్చారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలే పాలకులని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ ముడుకు వెళ్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందన్నారు. అహంకారంతో పాలన సాగించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడారని గుర్తు చేశారు. అన్ని బలాలకంటే ప్రజా బలం గొప్పదని కాంగ్రెస్ పార్టీ ప్రజాబలంతో రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తుందన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో విద్య, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పాఠశాలల్లో, ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.బల్మూర్ మండలంలో జాతీయ ఉపాధి హామీ పనుల్లో సామాజిక తనిఖీలో వెలుగు చూసిన అవినీతి అక్రమాల తుది నివేదికతను అందించాలని ఎంపీడీవో కు ఆదేశించారు. గ్రామాల్లో సీసీ రోడ్ల పనులు చేయకుండానే రికార్డులను సృష్టించి బిల్లులు స్వాహా చేసిన వారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామాల్లో విద్యుత్ సప్లై లో అంతరాయం జరిగితే ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలన్నారు. గతంలో మాదిరిగా ఫోన్ స్విచ్ ఆఫ్ లు చేసుకొని నిర్లక్ష్యం వహించడం తగదనీ హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరుల పారుతున్న రాబడి మీద ఉన్న ధ్యాస ప్రజల ఆరోగ్యం అభివృద్ధిపై ఉండేది కాదని విమర్శించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో పాటు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. సర్పంచులకు ఇది చివరి సర్వసభ్య సమావేశం కావడం వల్ల ఎమ్మెల్యే వారిని సన్మానించారు. అధికార దర్పానికి తావు లేకుండా నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేసేవారిని ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిమండల తహశీల్దార్ సదిబ్ , ఎంపిడివో దేవాన్న, ఎంపీపీ అరుణా, వైయస్ ఎంపీపీ నారాయణ, జడ్ పి టి సి లక్ష్మీ దేవామ్మ, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా ఆర్టిఓ అవినాష్ నాయక్ చౌహాన్

**వనపర్తిలో ఘనంగా 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు**

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి జనవరి 30:** ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి (ఆర్టీవో) అవినాష్ నాయక్ చౌహాన్ సూచించారు. సోమవారం జిల్లా ట్రాన్స్ పోర్ట్ కార్యాలయం నుంచి ఎకో పార్క్ వరకు 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ నాయక్ చౌహాన్ బుల్లెట్ వాహనం నడుపుతూ వాహనదారులకు అవగాహన కల్పించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో బైక్ ర్యాలీని నిలిపి ద్విచక్ర వాహనం నడిపే వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అలాగే కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని అవగాహన కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా



వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది, ఆర్టిఏ ఏజెంట్లు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు

# నాచారం నుండి ఉప్పల్ వరకు ఆటోలో ప్రయాణించిన నాచారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు మేకల ముత్యం రెడ్డి

- ఆటోడ్రైవర్ల సమస్యలు అడిగి తెలుసుకున్న ముత్యంరెడ్డి
- ఆటో డ్రైవర్‌లను ప్రభుత్వం ఆదుకోవాలి

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** ఆటో డ్రైవర్ల సమస్యలు తెలుసుకోవడానికి నాచారం నుండి ఉప్పల్ వరకు ఆటోలో ప్రయాణించిన మేకల ముత్యంరెడ్డి మార్గమధ్యలో ఆటో డ్రైవర్ సమస్యను అడగగా ఉచిత బస్సు సౌకర్యం వచ్చిన నాటి నుండి మేము చాలా ఇబ్బందులు పడుతున్నాం ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటో తిప్పితే 300 నుండి 400 రూపాయలు వస్తున్నాయి ఈ వచ్చే డబ్బులతోనే ఆటో కి గ్యాస్ ఇంటికి రాయి పిల్లల స్కూలు ఫీజులు మరియు ఇంటిని గడపడం చాలా ఇబ్బంది అవుతుందని ఆటో డ్రైవర్ తెలిపారు ఈ సందర్భంగా ముత్యంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్ల అందరికీ ప్రతి నెల 15 వేల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడకుండా చూడవలసిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే



ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



**ఫోకస్ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సింగితం నుండి కర్చల్ డాంబరరోడ్డు ప్రారంబామైంది ప్రియతమా వైద్య ఆరోగ్య శాఖమంత్రి సైన్స్, టెక్నాలజీ దామోదర రాజానర్సింహా వారి ఆదేశాలతో రోడ్డు పని మరియూ బోగులంపల్లి ఎత్తిపోతల ఫతకం పునాపారంభించిడం జరిగింది దామోదర్ రాజానర్సింహా గెలవగానే రోడ్డు మరియూ ఎత్తిపోతల ఫతకం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు గెలిచినా 50 రోజులలోనే పనులు ప్రారంభించాడం ఇచ్చిన మాట నిలపెట్టుకోవడం దామోదర గారి నైజం కర్చల్ నాగనపల్లి రాయిపల్లి ఇందూర్ గ్రామ ప్రజలు రోడ్డు పనులు ప్రారంభం అలాగే ఎత్తిపోతల ఫతకం ప్రారంభ పనులు చూసి ఇక్కడి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు రేపు అనగా సోమవారం కుస్తీ పోటీలకు హాజరై జాతరకు ప్రజలు అందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని కర్చల్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మరియూ గ్రామ పెద్దలు అభిప్రాయం వ్యక్తం చేసారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- జిల్లా పోలీసు మైదానంలో స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన ఎస్పీ రక్షిత కె మూర్తి




**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి జనవరి 30:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి అన్నారు. సోమవారం జిల్లా పోలీసు మైదానంలో నిర్వహించిన జిల్లా స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై అదనపు ఎస్పీ తేజావత్ రాందాస్, డి.ఎస్.పి ఆనంద్ రెడ్డిలతో కలిసి శాంతికపోతాలు (పావురాలు) ఎగరవేసి క్రీడలు ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 120 మంది పోలీసు సిబ్బంది ఐదు టీములుగా ఏర్పడి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, 100 మీటర్ల పరువు పందెం, 200 మీటర్స్ పరుగు పందెం, లాంగ్ జంప్, బాల్ బ్యాడ్మింటన్ వంటి ఐదు రకాల క్రీడలకు టోర్నమెంట్స్ నిర్వహించారు. ఆత్మకూర్ సర్కిల్, కొత్తకోట సర్కిల్, వనపర్తి సర్కిల్, ఆర్మడ్ రిజర్వు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బందితో కలిసి ఐదు టీములుగా ఏర్పడి క్రీడలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతినిత్యం ఒత్తిళ్లు ఉంటాయని వాటిని అధిగమించేందుకు తమ సిబ్బందికి క్రీడా పోటీలు ఏర్పాటు చేసి మానసిక ప్రశాంతతను నెలకొల్పేందుకు పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరచడంతోపాటు స్నేహపూర్వక అలవాటును పెంపొందించుకోవాలని కోరారు. క్రీడల్లో విజయం సాధించిన వారు ఓటమి చెందిన వారిని హేళన చేయకుండా స్నేహంగా మెలగాలని అలాగే క్రీడల నిర్వాహకులు క్రీడాకారులకు సహకరించాలని తెలిపారు. క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని ఇటువంటి క్రీడలు ఎల్లప్పుడూ నిర్వహించినా తాను ప్రోత్సహిస్తానని భరోసా కల్పించారు.

# మంత్రి పొంగులేటి చొరవతో...ఆరేళ్ల కల సాకారం


- అప్పలనర్సింహాపురానికి బస్సు సర్వీస్
- ఆర్టీసీ అధికారులతో మాట్లాడిన క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి
- హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు



**పాలేరు,ఫోకస్ న్యూస్,జనవరి 29:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పల్లెలోని సమస్యలు ఒక్కొక్కటిగా తీరుతున్నాయి. అప్పలనర్సింహాపురం గ్రామస్తుల ఆరేళ్ల కల మంత్రి పొంగులేటి చొరవతో సాకారమైంది. గత ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు తమ గ్రామానికి బస్సు సర్వీస్ ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని చెబుతూ ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దృష్టికి ఆదివారం తీసుకువెళ్ళారు. వెంటనే ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. గ్రామస్తుల కోరిక మేరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన అధికారులు బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఉదయాన్నే ఆ గ్రామానికి బస్సు రావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఎనికె జానకి రామయ్య, మన్నే నగేష్, శీలం పెద్ద వెంకటేశ్వర్లు, పుసులూరి విశ్వనాథం, పెంటమాల అశోక్, వెంపటి స్వామి, అయినాల భాస్కరరావు తదితరులు ఉన్నారు.

# ఓటరు జాబితా దరఖాస్తుల పరిశీలనను వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ జనవరి 29**

నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ తాహసిల్దార్లను ఆదేశించారు. ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కోసం ఫామ్ 6,7,8 ల ద్వారా అందిన దరఖాస్తుల నిర్వహణ, ధరణి పెండింగ్ దరఖాస్తులపై అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావులతో కలిసి తాహసిల్దార్లు ఆర్డీవోలతో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ....... 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల బిఎల్ఓల వారీగా వచ్చిన ఫారం 6,7,8 దరఖాస్తు ఫారాలు పరిశీలించి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తాహసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఫిబ్రవరి 8వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల కానుందని తప్పులు లేకుండా ఓటర్ల జాబితాను విడుదల చేసేందుకు తాహసిల్దార్లు దరఖాస్తు ఫారంలను క్షుణ్ణంగా పరిశీలించి జాబితాలో చేరేలా చూడాలన్నారు. నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించడంతో పాటు ఆన్లైన్లో నమోదు చేసేందుకు ఆర్డీవోలు, తాహసిల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఫారం 6 ద్వారా వచ్చిన 5796 దరఖాస్తులు, ఫారం 7 ద్వారా వచ్చిన 3687 దరఖాస్తులు ఫారం 8 ద్వారా వచ్చిన 2987 దరఖాస్తులు ఇంకా పెండింగ్లో ఉన్నాయని వాటినన్నిటిని రానున్న రెండు రోజుల్లో పరిశీలించి పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలో రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయి ఓటర్ల సవరణ పరిశీలన అధికారి రోల్ అబ్జర్వర్ పర్యటించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంబంధించిన పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తహసిల్దార్లను హెచ్చరించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు అత్యంత పకడ్బందీగా జరుగుతాయని అధికారులు కూడా అంతే జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ధరణి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. తాహసిల్దార్ లాగిన్ లో ఉండే ధరణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. బినామీ పేర్లతో కొనసాగే రేషన్ షాపుల వివరాలను, నూతన రేషన్ షాపులకు నమోదు చేసుకున్న దరఖాస్తుల వెంటనే అందించాలని ఆదేశించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**ఫోకస్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా మండలం రాయికోడ్ 29-01-2024 కర్చల్ గ్రామంలో 5 రోజులనుండి కొనసాగుతున్న శ్రీ హజరత్ షానురె ఇమామ్ మరియు శ్రీ హజరత్ యాదుల్ల హుస్సేన్ 101 దేవుండ్ల జాతర ఐదొవరోజు కుస్తీ పోటీలలో ఈ రోజు ఘనంగా ముగిషాయి కుస్తి పోటీలలో గెలిచినా విజేత లకి వెండి కడియలు బహుకరించారు కార్యక్రమం లో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ షైక్ యాదుల్ల రాయికోడ్ మండలం %ంఱ% వెంకట్ రెడ్డి గారు కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు జి. అంజయ్య గారు మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ప్రభాకర్ సర్పంచులు ఖేదారినాథ్ పటేల్ మహిపాల్ రెడ్డి హన్మంతు తులజమ్మ మొగులయ్య కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు చుట్టూ పక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు న్యూస్ రిపోర్టర్ పి. మధుకర్ రెడ్డి**



## ఈ నెల 30న జడ్పీ సర్వసభ సమావేశం

## జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ ఉష

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ జనవరి 29:**



ఈ నెల 30 మంగళవారం నాడు జిల్లా స్థాయి ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం ఉదయం 11:00 గంటలకు నిర్వహించడం జరుగు తుందని నాగర్ కర్నూల్ జడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి ఉష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:00 గంటలకు జడ్పీ చైర్పర్సన్ అధ్యక్షతన నాగర్ కర్నూల్ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ భవన్ ఎక్స్ఛేంజ్ భవన సమీపంలో గల ఎస్ జే ఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రారంభం కానుందని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు సమావేశానికి హాజరుకావాలని కోరుతూ జిల్లా గౌరవ మంత్రివర్యులు, ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీలకు సమావేశం అజెండా అంశాలతో సమాచారం పంపినట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆమె నేడు ఒక ప్రకటనలో కోరారు.

## వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వినతి పత్రం అందజేత





**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 29:** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఎస్సీ ఎంపీ స్థానానికి పోటీచేయడానికి బీఆర్ఎస్ పార్టీ తరుపున నాకు అవకాశం కల్పించాలని కోరుతూ..మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీస్సులతో మహబూబాబాద్ మాజీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్,స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మార్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇవ్వగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు..మంగళపెల్లి ఆశయ్య గత 30 సంవత్సరాలుగా టీఆర్ఎస్ పార్టీ కోసం పని చేస్తూ 2001 సంవత్సరంలో ఎంపిటిసి గా పని చేశారు.. అప్పటినుండి ఇప్పటివరకు ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ వెన్నంటూ ఉంటూ..2012 సంవత్సరంలో తెలంగాణ ఉద్యమకారునిగా క్రియాశీలకంగా చురుకుగా పాల్గొంటూ ఉద్యమాలు జరిగినప్పుడు జైలుకు పోయి వచ్చాడు.. ప్రతి ఎన్నికల్లో అహర్నిశలు గా పార్టీ కోసం పనిచేశారు... రానున్న పార్లమెంట్ ఎన్నికలలో వరంగల్ ఎస్సీ ఎంపీ స్థానానికి పోటీ చేయడానికి టీఆర్ఎస్ పార్టీ తరపున నాకు అవకాశం కల్పించే విదంగా కృషి చేయాలి అని అన్నారు..